Register Number :

Name of the Candidate :

**5 0 0 5**

## B.A./ B.Sc. / B.C.A./ B.Music. / B. Dance DEGREE EXAMINATION, 2012

( FIRST YEAR )

**( PART - I - TELUGU)**

( PAPER - I )

### 114 / 515. POETRY AND GRAMMAR

*( Candidates joined during 2009-10 and after)*

May ] [ Time : 3 Hours

Maximum : 100 Marks

**I. కిందివాటిలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి** 20

1. కన్నియమీద నా తలపు గాఢము, కూరుకురాదు రేయి నా
కెన్నడు, నా వివాహము సహింపక రుక్మి తలంచు కీడు నే
మున్నె యెఱుంగుదున్, బరులమూక లడంచి కుమారి దెత్తు వి
ద్వన్నుత! మాను దెచ్చి నవవహ్నిశిఖన్ వడి దెచ్చుకైవడిన్

**Turn over**

2. అంబుధిలో నొక్కయలఘుతర ద్వీప
మున ధర్మవర్తి నా జనునరేంద్రు
పురమున నొకవైశ్యవరు డధ్వరాదిస
త్కర్మరుడును శాంతిదాంతియుతుడు
గురుణాపరుడు దాన నిరతుండు ధన ధాన్య
శోభియు బహుపుత్రలాభవిలసి
తుండు నై వర్తించు చుండగ నిలు సేరె
నొక కాకి, యతని పుత్రకులు దాని
కెంగిళులు పెట్టి కొనియాడ, నెలమి బెరిగి
క్రొవ్వి కడు మీఱి, యెట్టి పక్షులును దన్ను
బోల వనియెడు దుర్మానమున దృణీక
రించి, యది పెక్కుభంగుల గ్రీడ సలుపు

**II.కిందివాటిలో ఒకదానికి సమాధానం రాయండి** 20

1. హంసకు కాకికి వైరం ఎందుకొచ్చింది?
2. అన్నమాచార్య కీర్తనల్లో కనిపించే సామాజికాంశాలు

**III.కిందివాటిలో ఒకదానికి వ్యాసరూప సమాధానం రాయండి** 20

1. పూర్ణమ్మ వ్యక్తిత్వం
2. రాయప్రోలు ప్రబోధించినదేమిటి?

**IV.కిందివాటిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి** 4×5=20

1.హృదయములు చీల్చి చదువుడో సదయులార
2.కన్నుల కాంతులు కలువల చేరెను
3.పొగడరా నీ తల్లి భూమి భారతిని!



4.వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్య చరిత!
5.సలతో బురుడించు వాయసంబులు జగతిన్
6.జన్మమేల? యెన్ని జన్మములకు?

**V. ఉత్పలమాల పద్యలక్షణాలను రాయండి** 5

**VI. కింది గేయానికి భావం రాయండి** 15

అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించు నాడు,
ఓరుగల్లున రాజ వీర లాంఛనముగా
బలు శస్త్రశాలలు నిలుపు నాడు,
విద్యానగర రాజవీథులన్ కవితకు
పెండ్లి పందిళ్లు కప్పించువాడు,
పాట్నూరికి సమీపమున ఆంధ్ర సామ్రాజ్య
దిగ్జయ స్తంభ మెత్తించు నాడు,
ఆంధ్ర సంతతి కే మహితాభిమాన
దివ్య దీక్షా ముఖస్ఫూర్తి తీవరించె,
ఆ మహావేశ మర్థించి యాంధ్రులార!
చల్లు డాంధ్రలోకమున నక్షతలు నేడు